నేటి దినపత్రిక
# సూర్య
## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 8 | మార్చి | 2024 | పేజీలు : 8






## నేడు కోట గుళ్ళులో
# శివ కళ్యాణ మహోత్సవం

**మూడు రోజులపాటు కార్యక్రమాల నిర్వహణ**

**పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు**

**ముఖ్య అతిథులుగా హాజరుకానున్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ గణపురం మార్చి 07 మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోటగుళ్లు ముస్తాబయ్యాయి. కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నుండి ఆదివారం వరకు ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. నేడు శుక్రవారం ఉదయం గణపతి పూజతో కార్యక్రమా లు ప్రారంభం కానున్నాయి సాయంత్రం ఏడు గంటలకు శివ కళ్యాణ మహోత్సవం జరగనుంది. కళ్యాణ మహోత్సవ క్రతువును ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకట లక్ష్మీనరసింహారావు పావన రాజ్యలక్ష్మి దంపతులు నిర్వహించనున్నారు. శివరాత్రి మహా జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు మిగతా 2లో..



# శంభో శంకరా...!

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 07, మేజర్ న్యూస్...

పరమ శివుడు బోళా శంకరుడు దోసెడు ఉదకముతో అభిషేకించినంతనే పరవశించిపోయి భక్తులను బ్రోచే పరమాత్ముడికి అత్యంత ప్రతీకరమైన మహా శివరాత్రి పర్వదినం రానే వచ్చింది. కాసిన్ని నీళ్లతో.... కొన్ని బిల్వ పత్రాలతో కొంచెం బస్వంతో సంతోషపడి వరాలిచ్చే దేవుడు ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం మహాదేవుడైన శంకరుడే. రోజంతా ఉపవాసం.... శివ నామస్మరణ ... రాత్రంతా జాగరణ ....శుక్రవారం జరుపుకునే ఈ పవిత్రమైన పండగ కోసం ఆలయాల్లో మిగతా 2లో..

**నీల కంఠ నమోనమ :**

**నేడు మహాశివరాత్రి**

**శివరాత్రికి ఆలయాలు ముస్తాబు**

**ప్రత్యేక పూజలు నిర్వహించనున్న భక్తులు**

**ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు**

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

2లో



## ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు
## ప్రతి పోలీస్ అధికారి పారదర్శకంగా విధులు నిర్వహించాలి

**ఓటు హక్కు వినియోగించుకొనేందుకు ప్రశాంతమైన వాతవరణాన్ని కల్పించాలి**

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

6లో






ఓం నమఃశివాయ
మహాశివరాత్రి జాతర శుభాకాంక్షలు..
మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు
తేది.7-3-2024 నుండి 11-3-2024 వరకు
శ్రీశ్రీశ్రీ రుద్రేశ్వరస్వామి వారి
వేయి స్థంభముల దేవాలయం
తేది. 8- 3-2024 శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం,
శ్రీ రుద్రేశ్వరి రుద్రేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవం
తేది. 9-3-2024 శనివారం సుప్రభాతం, గణపతిపూజ, రుద్రాభిషేకం, నాగవెళ్లి
తేది. 10-3-2024 ఆదివారం సుప్రభాతం, గణపతిపూజ, రుద్రాభిషేకం, అన్నపూజ
తేది. 11-3-2024 సోమవారం సుప్రభాతం, గణపతిపూజ, మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, శ్రీ ఆంజనేయ స్వామి వారికి చందనోత్సవం, ఆకుపూజ, పూర్ణాహుతి, మహాబిల్వార్చనలు జరుగును
గంగు ఉపేంద్రశర్మ, ఆలయ ప్రధాన అర్చకులు కార్యనిర్వాహణాధికారి, ఆలయ సిబ్బంది
శ్రీశ్రీశ్రీ రుద్రేశ్వరస్వామి వారి వేయి స్థంభముల దేవాలయం, హన్మకొండ.



## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 07, మేజర్ న్యూస్ : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ రంగల్ నిట్ గెస్ట్ హౌస్ కు గురువారం చేరుకున్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మొక్క ను అందచేసి స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి పోలీసుల గౌరవ వదనం అందచేశారు.

# శంభో శంకరా...!

మొదటి పేజీ తరువాయి..

జాతర ఉత్సవాలు ఆరు రోజుల క్రితమే ప్రారంభమయ్యాయి. శివ పార్వతుల కల్యాణం... లింగోద్భవ సమయంలో ప్రత్యేక అభిషేక పూజలు చేయనున్నారు. మహా ఉత్సవానికి హాజరయ్యే భక్తల కోసం ఆలయాలను ముస్తాబు చేశారు. మహా శి వరాత్రి పర్వదినం సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని ఆలయాలు ముస్తాబయ్యాయి. భక్తులు రాత్రంతా జాగరణ చేయడా నికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయాల్లో శివ కల్యాణోత్సవం, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఇందు కోసం ఆలయాల్లో అన్ని ఏర్పాట్లు చేశారు. శివ రాత్రి సందర్భంగా నగరంతో పాటు పట్టణాల్లోని మార్కెట్లు పండ్ల అమ్మకాలతో సందడి గా మారాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం హర హర శంభో శంకర ... ఓం నమ: శివాయ స్మరణలతో మారమోగ నున్నాయి. ఇప్పటికే శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఉప వాసాలకు సిద్ధమయ్యారు. శి వరాత్రి రోజున ఆలయాలకు వెళ్లి శివ లింగాలకు అభిషేకం,తదతర పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న శివాలయా లతో పాటు గ్రామాల్లోని శైవ క్షేత్రాలు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. హనుమకొండ లోని వేయిస్తంభాల గుడి, శ్రీ సిద్దేశ్వర దేవాలయం , వరంగల్ కోటలోని స్వయంభూ శ్రీ శంభులింగేశ్వరస్వామి ఆలయం,కాజీపేట మడికొండ లోని మెట్టు రామలింగేశ్వరస్వామి దేవస్థానం, ఐనవోలు మల్లికార్జున స్వామి, వరంగల్ కాశీబుగ్గలోని శ్రీ కాశీ విశ్వేశ్వర శ్రీ రంగనాథస్వామి, దుర్గేశ్వర స్వామి వారి దేవాలయం, కరీమాబాద్ లోని బోమ్మల గుడి తదితర ఆల



యాలు విద్యుత్ అలంకరణతో మెరిసిపోతున్నాయి. భక్తుల కోసం ప్రృతేక క్యూ లైన్ల ఏర్పాటు చేశారు. జిల్లా యంత్రాంగం, దేవాదాయ శాఖ , బల్దియా ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నారు. భక్తులకు ఎండ తగల కుండా చలువ పందిళ్ల వేశారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ వేళ, ప్రత్యేక అభిషేకం, మహా మంగళ హారతి, శివనామస్మరణతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.


## నేడు కోట గుళ్ళులో

# శివ కళ్యాణ మహోత్సవం



మొదటి పేజీ తరువాయి..

నిర్వహించనున్నారు. శివరాత్రి పర్వదినం అనంతరం శనివారం ఉదయం స్వామివారికి మహా అన్నపూజ ఆదివారం సాయంత్రం శివపార్వతుల ఊరేగింపు గ్రామోత్సవం నిర్వహించనున్నారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు, హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపి పోతరాజు సాయి చైతన్య, కీర్తి దంపతులతో పాటు, పరకాల లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ లలితాదేవి రాజేశ్వర్ ప్రసాద్, భూపాలపల్లి జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, భూపాలపల్లి సిఐ దుమ్మాటి నరేష్ కుమార్





లక్ష్మి, పెద్దపల్లి ధర్మారం తహసిల్దార్ అంబటి రజిత సురేష్ దంపతులు హాజరుకానున్నారు. శివరాత్రి జాగరణకు వచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు.






## పెండింగ్ వేతనాలను
# వేంటనే విడుదల చేయాలి

మహబూబాబాద్ టౌన్, మార్చి07, మేజర్ న్యూస్ (సూర్య): పెండింగ్ వేతనాలను వేంటనే విడుదల చేయాలని గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండో ఏఎన్ఎం లు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, జిల్లా ఉపాధ్యక్షులు నర్ర శ్రావణ్, రెండో ఏఎన్ఎంయూనియన్ జిల్లా కార్యదర్శి డి జ్యోతి మరియు జిల్లా అధ్యక్షురాలు కే అశ్విని పాల్గొని మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ నందు పిహెచ్, యుపిహెచ్లలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు కాంట్రాక్ట్ ప్రాతిపదికన నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్నారని వారికి కేవలం 27 వేలు రూపాయలు మాత్రమే ఉండగా అందులో పి.ఎఫ్ కటింగ్ పోగా 25 వేల రూపాయలు జీతం చేతికి వస్తుందని వారు 33 రకాల రికార్డులను నిర్వహించటంతో పాటు 33 యాప్ లను కూడా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి టి.ఎ, డి.ఎ లు కూడా మంజూరు చేయడం లేదని కేవలం జీతాలపై మాత్రమే వారు ఆధారపడాల్సి వస్తుందని అన్నారు. వీరికి రావాల్సిన 6 నెలల పిఆర్సిబకాయిలను ప్రభుత్వం ఇంతవరకు విడుదల చేయలేదని, దానితో పాటు ఎవిడి అమౌంట్ బకాయిలను కూడా ఇవ్వలేదన్నారు. రావాల్సిన అలవెన్స్ ఆన్ ట్రేడ్ అలవెన్స్ శానిటేషన్ ఫండ్, యూనిఫాం అలవెన్స్ ఇంత వరకు చెల్లించలేదని అన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో కుటుంబా భారంతో ఇబ్బందులకు గురి అవుతున్నామన్నారు. కావున వెంటనే వీరికి కావాల్సిన 6 నెలల పిఆర్సి బకాయిలతో పాటు 3 నెలల జీతం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను పరిష్కరించని యెడల రాష్ట్ర కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎం లు సుమలత, స్నేహలత, నసీమ, విజయ, ప్రేమలత, సునిత, సుజాత, పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

# లింగగిరిలో స్వయం పరిపాలన దినోత్సవం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని లింగగిరి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యాబోధన అందించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. ప్రధానో పాధ్యాయులుగా అంజలి, ఉపాధ్యాయులుగా సాత్విక, రామ్ చరణ్, సంతోష్, రోహిత్, ప్రవచన్, అంజిల్, గౌతవ్, వర్షిని, అటెండర్ గా సాయికృష్ణ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పడిదం కట్ట స్వామి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రబాన్ రాజ్, జయశ్రీ, ఆఫీస్ సబార్డినేట్ సయ్యద్ రహిమత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కురవి జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు

## ఆర్టీసీ డిఎం




మహబూబాబాద్ టౌన్, మార్చి07, మేజర్ న్యూస్ (సూర్య): మహాశివరాత్రి సందర్భంగా కురవి జాతర కు ప్రత్యేక బస్సులు శుక్ర వారం జరగనున్న కురవి శ్రీ భద్రకాళి సమేత వీర భద్ర స్వామి కళ్యాణ మహో త్సవానికి మహబూబా బాద్ డిపో నుండి 15 ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని డిఎం ఎం శివ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేసినారు. ఇట్టి బస్సులను మహబూబాబాద్ బస్టాండు, తొర్రూర్ బస్టాండు పాయింట్, రైల్వే స్టేషన్, కురవి గేట్ ల నుండి నడుపుతున్నామని మహబూబాబాద్ నుండి కురవి జాతర కు మహాలక్ష్మి స్కీం క్రింద ఆడవాళ్లకు ఫ్రీ మరియు మగవారికి 20/- రూపాయలు , 10/- పిల్లలకు చార్జీ నిర్ణయించడం జరిగింది. కావున ప్రయాణికులు అధిక సంఖ్యలో ఆర్టీసీ బస్సులలో సురక్షితంగా సుఖవంతంగా ప్రయాణించి కురవి జాతరను విజయ వంతం చేయాలని డిపో మేనేజర్ఎం శివ ప్రసాద్ కోరారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



కేసముద్రం, మార్చి 7, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని అర్పనపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల గురువారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం గా పి. వైష్ణవి, ఉపాధ్యాయ లుగా ఎస్.వైష్ణవి, ఈ. సన, ఈ. కావ్య, ఎల్.వరుణ్,వై. సాగర్ ,డి.చరణ్, టి.సాత్విక్, పి.క్రిష్, కే. మని వ్యవహరించారు. అనంతరం జరిగిన సమావేశంలో చాత్రోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు గా మారి పాఠాలు బోధించడం వల్ల ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవం పెరిగిందని అన్నారు. పాఠశాల హెచ్ఎం ఎన్ నరసిం హరాజు మాట్లాడుతూ... విద్యార్థులలో నిగూఢంగా ఉన్న సృజనా త్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. నర్సింహ రాజు,ఉపాధ్యా యులు ఎం.నర్సింహ స్వామి, ఎస్.వినోద్ కుమార్,బి.శ్రీను, వై. కరుణ పాల్గొన్నారు.

## తిమ్మరాయిని పహాడ్‌లో
# జీరో కరెంట్ బిల్లు ప్రారంభం

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని తిమ్మరాయిన్ పహాడ్ గ్రామంలో జీరో కరెంటు బిల్లును తిమ్మరాయిని పహాడ్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఏటుకూరి జయరాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత 200 యూనిట్ల కరెంట్ బిల్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జోర్నెస్, జోజి, తామస్, నాగోతు జోజి, రవికుమార్, యదనపెళ్లి జయరాజు, కోటయ్య మంద నరేష్, చిరంజీవి, రజాక్, తదితరులు పాల్గొన్నారు.



# సృష్టికి ప్రతి సృష్టినిచ్చి సమాజానికి మార్గ నిర్దేశంన్నిచ్చేదే మహిళ

## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్

నెల్లికుదురు మార్చి 7 మేజర్ న్యూస్ (సూర్య)సృష్టికి ప్రతి సృష్టినిచ్చి సమాజానికి మార్గ నిర్దేశాన్నిచ్చేదే మహిళలుఅనిఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్, సీనియర్ అధ్యాపకులు ముక్కెర ప్రకాష్ బాబులుతో కలిసి మా ట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో పురు షులతో సమానంగా రాణించాలని,మహిళలు విద్యతోపాటు తమలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి ధైర్యంగా ముందుకు సాగాలని,మహిళలు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.మహిళల అభివృద్ధితోనే కు టుంబాలు బాగుపడుతాయని,మహిళలు ఆత్మరక్షణ కోసం నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల మహిళా ఉద్యో గులైన కొల్లిపాక స్పందన, కూంజా మంగమ్మలను శాలువాలతో సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో సిఎస్ కక్కెర్ల రామ్మూర్తి, డివో నాగిరెడ్డి, దూపటి శ్రీనివాస్, భూక్య నాగేశ్వరరావు, కందికొండ బాబు, పెద్దూరి వెంకటేశ్వర్లు, కూన సతీష్, లడ్ మహేందర్ యనమాల సుధాకర్, దేశెట్టి యాకన్న, లక్ష్మణ్, గౌరీ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత విద్యుత్,వంట గ్యాస్ కోసం ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోండి

### డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి



కేసముద్రం,మార్చి 7, మేజర్ న్యూస్ (సూర్య): సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రూ.500 లకే వంట గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు విద్యుత్ విని యోగదారులకు ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ పథకం కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ లబ్ధి చేకూరకపోతే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రమును సంప్రదించా లని కాంగ్రెస్ పార్టీ డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి తెలిపారు. గురువారం అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా పాలనలో ప్రజలందరూ ఉచిత విద్యుత్ కోసం , సబ్సిడీ గ్యాస్ సిలిండర్ కోసం దరఖాస్తు చేసుకున్నటువంటి వారు ఎవరికైనా ఉచిత విద్యుత్తు పథకం అమలు కాకుండా జీరో బిల్లు రానివారు,గ్యాస్ సిలిండర్ రూ.500 లకు రాని లబ్ధిదారులు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రమును ప్రతి మండల కేంద్రాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పథకం అమలు వారు సంబంధిత ఎంపీడీవో కార్యాలయం నందు ప్రజా పాలన దరఖాస్తు రసీదు, కరెంటు బిల్లు జిరాక్స్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్, గ్యాస్ సబ్సిడీ కోసం వీటితో పాటు గ్యాస్ కనెక్షన్ నెంబర్, కంపెనీ వివరాలను తెలియపరచు జిరాక్స్ ను జతచేసి ఆఫీసు నందు ఇవ్వవలెనని మహేందర్ రెడ్డి తెలిపారు. అదేవి ధంగా అనివార్య కారణాలవల్ల ప్రజాపాలన రోజు దరఖాస్తు చేసుకోని వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని, ఈ కార్యక్రమం గురువారం ప్రారంభమైందని,ఎంపీ ఎన్నికల కోడ్ రానంతవరకు ఈ కార్యక్రమం జరుగుతుంద ని, అందువల్ల ఆయా పథకాల లబ్ధి కోసం సంబంధిత కార్యాల యంలో అధికారులను సంప్రదించాలని డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి కోరారు.

## గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

### చెన్నారావుపేట ఎంపీడీవో గోవిందరావు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): వేసవికాలం ప్రారంభమైందని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని చెన్నారావుపేట ఎంపీడీవో గోవిందరావు అన్నారు. గురువారం మం డల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యద ర్శులు, ఫీల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మిషన్ భగీరథ నీటిని నల్లాల ద్వారా గ్రామాల్లోని ప్రజలకు ప్రతిరోజు అందే విధంగా చూడాలన్నారు. మిషన్ భగీరథ నీరు సరఫరా కాని రోజు ప్రభుత్వ మంచినీటి బావుల ద్వారా తాగునీరు అందే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే గ్రామపంచాయతీ నర్సరీలలో మొక్కల పెంపకాన్ని చేపట్టాలన్నారు. మొక్కలు ఎండిపోకుండా షెడ్ నెట్లను ఏర్పాటు చేసి ప్రతిరోజు నీటిని అందిస్తూ సంరక్షించాలని సూచించారు. అదేవిధంగా గ్రామాలలో ఎప్పటి చెత్తను అప్పుడే డంపింగ్ యార్డ్ లకు తరలించి సైడ్ డ్రైనేజీలలో చెత్తాచెదారం పేరుకు పోకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని నిర్లక్ష్యం చేసినట్లయితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, ఏపీవో అరుణ, ఈసీ సిరిమల్ల కిషోర్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలు అందించిన అంగన్వాడీ టీచర్లకు ఘన సన్మానం

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఉత్తమ సేవలు అం దించిన అంగన్వాడి టీచర్లకు ప్రశంసా పత్రాలు అందించి ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకొని గురువారం వరంగల్ లోని వినయ్ గార్డెన్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన అంగన్వాడీ టీచర్లకు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చెన్నారావుపేట సెక్టార్ లో చెన్నారావుపేట కాలనీ సెంటర్ అంగన్వాడీ టీచర్ లక్ష్మీబాయి, తిమ్మరాయిని పహాడ్ సెక్టార్ లో జల్లి 2 సెంటర్ అంగన్వాడి టీచర్ కృష్ణవేణిలకు ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ శారద, ఐసిడిఎస్ నర్సంపేట ఏసీ డిపిఓ విద్య, సూపర్వైజర్లు మంజుల, శారద, తదితరులు పాల్గొన్నారు.

### కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ



కాటారం, మార్చ్ 07, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కాటారం ఎంపీపీ పంతకానీ సమ్మయ్య గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. అర్హులైన వారందరికీ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు, ఎంపిటిసిలు బాసాని రవి, జాడి మహేశ్వరి, రవీందర్ రావు, కొట్టే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని లింగగిరి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయురాలు జయశ్రీ, అంగన్వాడి టీచర్ పూలమ్మ, ఆయా పద్మ, వంట కార్మికులు మానస, రాధికలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పడిదం కట్టస్వామి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ పేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరంగంటి వెంకటేశ్వర్లు, ఉమాశంకర్, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రబాన్ రాజ్, ఆఫీస్ సబార్డినేట్ సయ్యద్ రహిమత్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలకు ఘన సన్మానం

పెద్దవంగర మార్చ్ 07, మేజర్ సూర్య న్యూస్: ఈరోజు జెడ్ పి హెచ్ ఎస్ పెద్దవంగర పాఠశాలలో రేపటి మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయిని మహిళా మణులను జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కరుణా మేడం ను, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు హైమ మేడం గారిని ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు బుదారపు శ్రీనివాస్ గారు,మరియు ఉపాధ్యాయులు రాజలింగం, అంజయ్య, యాకన్న, శ్రీధర్, గౌరీ శంకర్, విజయ్ కుమార్, వెంకన్న, షౌకత్ అలీ పాల్గొన్నారు.




## మున్నూరు కాపులకొరకై పోరాడుతుంది 'వద్దిరాజు రవిచంద్ర'

### మున్నూరు కాపు సంఘం నేతలు యాసం రమేష్,పాశం రమేష్

### ఖమ్మం సభకు భారీగా తరలివెళ్లిన కాపులు

నెల్లికుదురు,మార్చి7మేజర్ న్యూస్(సూర్య): మున్నూరు కాపుల హక్కులకై పోరాడుతుంది రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అని ఆ సంఘం జిల్లా కోశాధికారి యాసం రమేష్,మండల ప్రధాన కార్యదర్శి పాశం రమేష్ లు అన్నారు. గురువారంమండల కేంద్రం నుండి ఖమ్మం పట్టణంలో రాజ్యసభ సభ్యుడిగా రెండోసారి ఎన్నికైన వద్దిరాజు రవిచంద్ర ఆశీర్వాద సభకు భారీగాతరలి వెళ్లారు.అనంతరంవాహనాన్ని ప్రారంభించి వారు మాట్లాడుతూ.. తెలంగాణలో మున్నూరు కాపులను గుర్తించి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రవిచంద్రను ఎన్నుకున్నందుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు కు కృతజ్ఞతలు తెలిపారు.జాతి ప్రయోజనాలు,హక్కులకై పోరాడుతూ నిత్యం పరితపిస్తున్న రవిచంద్ర మరింత జాతీయస్థాయిలో ఉన్నత స్థాయికి ఎదిగి పోరాటాలను నిర్వహించాలని కోరారు. ఆశీర్వాద సభకు తరలివచ్చిన సంఘ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బండి శ్రీని




వాస్, బండి సోమయ్య,కనకం కృష్ణయ్య,యాసం వెంకటేశ్వర్లు, పాశంఅశోక్, బొల్లం సోమయ్య,ఆకుతోట సోమయ్య,కొంతం అశోక్,గాండ్ల ఉప్పలయ్య, యాసంవెంకన్నతో పాటు ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మహిళలు తమ శక్తిని నిరూపించుకున్నారు

### మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ పివిపి లలితా శివజ్యోతి




ములుగు, సూర్యప్రతినిధి మార్చి 7 (మేజర్ న్యూస్) : మహిళలు అన్ని రంగాల్లో తమ శక్తిని నిరూపించుకున్నారని, చట్టాలపై సైతం అవగాహన పెంపొందించుకోవడం వల్ల సమాజంలో మరింత అభ్యున్నతి సాధించవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ములుగు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ పివిపి లలితా శివ జ్యోతి అన్నారు. న్యాయ సేవా అధికార సంస్థ ములుగు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురు వారం ములుగు జిల్లా కోర్టులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ పివిపి లలితా శివజ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ స్త్రీలు చదువుకోవడం వల్ల తమ కుటుంబాన్ని పిల్లల్ని కూడా కాపాడుకో గలరని అన్నారు. చదువుకోవడం వల్ల నేడు స్త్రీ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా తనంతట తానే నిలబడే శక్తిని సంపాదిస్తుంది, స్త్రీ విద్య, స్త్రీ సంపద, అనేది పిల్లల భవిష్యత్తుకి కుటుంబ భవిష్యత్తుకు సమాజ శ్రేయస్సుకు దేశ ప్రగతి కి ఉపయోగపడుతుంది అందుకే మహిళలు అక్షరాష్యులు అయితే దేశం ఎంతో అభివృద్ధి చెందుతుంది అని తెలియ చేసారు. మహిళల కోసం ఎన్నో రకమైన చట్టాలు ఉన్నాయి. ప్రతి చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలి. స్త్రీ మూర్తులు ఆత్మగౌరవంతో స్వసక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే స్వయంగ నిర్మించుకోగలిగే ఉన్నత స్థితికి చేరుకొని స్త్రీ శక్తి ఏంటో ప్రపంచానికి తెలియజేస్తూనే ఉన్నారు. ఏ రంగంలోనూ తక్కువ కాదని వారిని వారు ప్రతిక్షణం రుజువు చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ. మాధవి కార్యదర్శి కమ్ సీనియర్ సివిల్ జడ్జి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి డి. రామమోహన్ రెడ్డి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జె. సౌఖ్య, ముఖ్య పరిపాలన అధికారి అనూప్ కుమార్, అదనపు పబ్లిక్ ప్రాస్యూటర్ బి.శ్యామ్ ప్రసాద్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మేకల మహేందర్, న్యాయవాదులు వేణుగోపాల్ చారి, యమ్. వినయ్ కుమార్, కె.రవీందర్, బి.స్వామి దాస్, ఆర్. రాజకుమార్, ఓ.రాజేందర్, పి.అర్చన, కే.సుస్మిత, బి.నవతా, జీ. రజిత, కోర్టు సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





### మండల పరిషత్ కార్యాలయంలో

## ప్రజా పాలన సేవా కేంద్రం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం కొనసాగుతుంది. గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కు గ్యాస్ సిలిండర్ కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నా వర్తించని వారు ప్రజా పాలన సేవా కేంద్రానికి తమ వద్ద ఉన్న ఆధారాలతో వచ్చి సరిచూసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని గ్రామాలలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ గడ్డం దయాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో టైపిస్ట్ రజిత, పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### ఎంపీడీవో జవహర్ రెడ్డి

గోవిందరావుపేట, మార్చి 7 (మేజర్ న్యూస్ సూర్య): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీడీవో జవహర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఎంపీడీవో కార్యాలయంలో మహిళా ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించడంతో పాటు మహిళలకు క్రీడలను నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయము గోవిందరావుపేట నందు మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా ప్రజా ప్రతినిధులను శాలువాలతో సన్మానం చేశారు. నిర్వహించిన క్రీడలలో( క్యారం చేస్ లెమన్ స్పోరట్స్ మ్యూజికల్ చైర్స్) విజేతలుగా నిలిచిన మహిళా మణులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు చాపల ఉమాదేవి, ఏలిసాల స్వరూప, ధారావత్ పూర్ణ, ఆలూరి శ్రీనివాసరావు, గోపిదాస్ ఏడుకొండలు, లావుడియా రామచంద్ర, కార్యాలయ సూపర్డెంట్ సాయి దుర్గలక్ష్మి, ఎంపీఓ సాజిదా బేగం, ఏపీఓ ప్రసూన, మహిళా పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు








# 21వ వార్డు అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నా

## పరకాల మున్సిపల్ 21వ వార్డు కౌన్సిలర్ ఆర్పి జయంత్ లాల్

## సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను ప్రారంభించిన కమిషనర్ నరసింహ, కౌన్సిలర్ ఆర్పి జయంత్ లాల్



పరకాల, మార్చి 07 సూర్య న్యూస్: 21వ వార్డు అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని పరకాల మున్సిపల్ 21వ వార్డు కౌన్సిలర్ ఆర్ పి జయంత్ లాల్ అన్నారు. గురువారం 21 వ వార్డులో సిసి, డ్రైనేజి నిర్మాణ పనులకు 14వ ఫైనాన్స్ నిధుల నుండి స్థానిక కౌన్సిలర్ ఆర్పి జయంత్లాల్ 7లక్షల నిధులు



మంజూరు చేయించారు. అనంరం కమిషనర్ నరసింహతో కలిసి ఆర్పి జయం త్లాల్ సిసి , డ్రైనేజి పనులను ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆర్పపి జయం త్లాల్ మాట్లాడుతూ 21వ వార్డు పరిధిలోని సుదమల్ల సమ్మయ్యయ వీధిలో వార్డు ప్రజల సమస్యను గమనించి కౌన్సిల్ సమావేశంలో మాట్లాడి 7లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు చెప్పారు. వార్డు ప్రజల సహాయ సహకారాలతో వారి సమస్యలు పరిష్కారానికి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, సోదా రామకృష్ణ, ఏకు రాజు, పసుల రమేష్, మార్క రఘుపతి, బండి సదానందం, షబ్బీర్ అలీ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి పారదర్శకంగా విధులు నిర్వహించాలి

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 07, మేజర్ న్యూస్: పార్లమెంటరీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి పారదర్శకంగా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల పకడ్బందీ నిర్వహణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సిపి ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి లో విధులు నిర్వహించే పోలీసు అధికారులకు ఒక రోజు ఎన్నికల శిక్షణ తరగతులను నిర్వహించారు. శిక్షణ తరగతుల్లో ఎన్నికల నోటిఫికేషన్ నుండి ఎన్నికల ముందు, ఎన్నికల రోజు ఎన్నికల తరువాత పోలీస్ అధికారులు నిర్వహించాల్సిన విధులు, పాటించాల్సిన నియమ నిబంధనలను వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల కు లోబడి పోలీసులు విధులు నిర్వహించాలని తెలిపారు. శాసన సభ ఎన్నికల నిర్వహణ తరహాలో పార్లమెంట్ ఎన్నికలను సైతం ఎలాంటి సంఘటన జరగకుండా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఎవరైన ఎన్నికల నిబంధనలు ఉల్లంఘనలకు పాల్పడినట్లయితే ఇందుకు సంబంధించిన పోలీస్ అధికారులు సాక్ష్యాలు సేకరించాలని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు తక్కువ మాట్లాడి ఎక్కువ పని చేయడం అవసరమని చెప్పారు. ప్రజలు స్వ చ్ఛందంగా తమ ఓటు హక్కు వినియోగించుకోనేందుకు అవసరమైన ప్రశాంతవం తమైన వాతవరణాన్ని కల్పించడంలో పోలీసులు ప్రధాన పాత్ర పోషించాలని తెలిపారు. ముఖ్యంగా ఎన్నికల నేరాలకు పాల్పడే వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి అందుబాటులో ఉంచుకో వాలన్నారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తే ప్రాంతాల పై ముందస్తూ నజర్ పెట్టాల్సి ఉం టుంది చెప్పారు. ప్రధానంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా నిజాయితీ తో విధులు నిర్వహించాల్సి ఉంటుందని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. సమావేశంలో డిసిపి లు రవీందర్, అబ్దుల్ బారి, ట్రైనీ ఐపిఎస్ శుభంనాగ్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.




# మండల సర్వసభ్య సమావేశాలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలుగా నిలువాలి

## ఎస్డిఎస్ నిధుల నుండి 24. 50 లక్షలు మంజూరి

## చేస్తున్నా ప్రజా ప్రతినిధులు, అధికారులు

## గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




పరకాల, మార్చి 07, సూర్య న్యూస్: రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం చేసి ప్రజా ప్రతినిధులు, అధికారులు బాధ్యతాయుతంగామసులు కొని ప్రజల అభిమానం చూరగొనాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి టి. స్వర్ణలత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రేవూరి పాల్గొన్నారు. మొదటిసారిగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరైన రేవూరి ప్రకాశ్ రెడ్డిని మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు శాలువలు కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి మాట్లాడుతూ మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశాలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలుగా నిలువాలన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం చేసి ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యతాయుతంగా మసులుకొని ప్రజల అభిమానం చూరగొనాలన్నారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారించుటకు ఎస్ డిఎఫ్ నిధుల నుండి రూ. 24.50 లక్షలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపిడిఓ అంజనేయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జోరుగా కల్తీ మద్యం విక్రయాలు

## పట్టించుకోని అధికారులు

## నామ మాత్రంగా ఎక్సైజ్ అధికారుల తనిఖీలు





ఖానాపూర్ మర్చి,07 సూర్య న్యూస్: మండలంలో ప్రభుత్వం మంజూరు చేసిన మూడు వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి జోరుగా మద్యం విక్రయాలు చేస్తూ మద్యం కల్తీలకు పాల్పడుతున్నట్లు విశ్వనీయ సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా వైన్స్ నిర్వాహకులు వ్యవహరిస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ వారు కన్నెత్తి చూసిన దాఖలు లేవు. లాభర్జన ధ్యేయంగా పెట్టుకుని వైన్ షాప్ నిర్వాహకలు మద్యం సీసాలలో నీళ్లు, స్పిరిట్ కలుపుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న వైన్ షాప్ నిర్వాహకులను ప్రశ్నించే వారు కరువయ్యారని స్థానిక ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. అత్యధికంగా అమ్ముడు పోయే బ్రాండ్లలో చీప్లిక్కర్ కలుపుతున్నారని, కొన్ని వైన్సో నీళ్ల కలిపిన మద్యం విక్రయాలు జరుపుతున్నారని సమాచారం. ఉదయం 10 గంటలకు ముందు, రాత్రి 10 గంటల తర్వాత మద్యం కల్తీ చేస్తున్నారని ఆంతరంగిక సమాచారం. మద్యం సీసాల పైన సీళ్లు ఉండగానే చాకచాక్యంగా మూతలు తొలగించి అందులో కొంత మద్యాన్ని తీసి దానిని మరో సీసాలో పోస్తున్నారని, వాటిల్లో చీప్లిక్కర్ కలిపి మళ్లీ యథావిధిగా షాపుల్లో పెట్టి మద్యం ప్రియులకు విక్రయిస్తున్నట్లు సమాచారం. స్పిరిట్లో బగారాలో కలిపే రంగు వేసి దానిని మందుగా తయారు చేసి, ఆ మందును బెల్టుషాపులకు తరలిస్తున్నట్లు వినికిడి. అబ్కారి శాఖ వారు ప్రభుత్వం విధించే మద్యం అమ్మకాల టార్గెట్ల పైన అధికారులు దష్టి పెడుతున్నారు తప్ప కల్తీ మద్యం అమ్మకాలపై ప్రత్యేకించి తనిఖీలు చేయకపోవడంతో మద్యం ప్రియుల ఆరోగ్యం గుల్ల అవుతున్నది. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి కల్తీ మద్యం అమ్మకాలను నివారించి, కల్తీకి పాల్పడుతున్న వైన్షాపుల లైసెన్సులను రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

## మహిళల సంక్షేమానికి, గౌరవానికి పోలీస్ శాఖ అత్యధిక ప్రాధాన్యత

### ఆకతాయిల ఆగడాలపై ప్రత్యేక నిఘా

### మహిళల భద్రతకు ప్రతిష్టాత్మకంగా పని చేస్తున్న షీ టీమ్ లు

### ఫిర్యాదుల స్వీకరణకు ప్రజలకు అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానం

### క్యూఆర్ కోడ్ ద్వారా ఉన్న చోటు నుండే

### వేధింపులపై నిమిషాల్లో ఫిర్యాదు చేయవచ్చు

### ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్



మహబూబాబాద్ టౌన్, మార్చి07, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా పరిధిలో షీ టీమ్ బృందాలు అధికారుల పర్యవేక్షణ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా పని చేస్తున్నాయని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ తెలిపారు. కళాశాలలు, పాఠశాలల్లో చదివే విద్యార్థినులు, మహిళలకు భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్ లు ఆకతాయిలు ఆగడాలకు అడ్డుకట్టు వెస్తునాయని ఆయన అన్నారు. రద్దీ ప్రాంతాలు, బస్టాండ్లు, విద్యాసంస్థల, దేవాలయాలు పరిసర ప్రాంతాల్లో షీ టీమ్ పోలీసులు మఫ్టీలో ఉంటూ ఆకతాయిలకు చెక్ పెడుతున్నారు.మహబూబాబాద్, తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలలో షీ టీం పోలీసులు ఆ శాఖ పనితీరుపై బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, ముఖ్య కుడలులో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో పోటీపడి పనిచేస్తున్నారని తాము పనిచేస్తున్న రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధిస్తున్నారని, అలాంటి వారికి షి టీమ్స్ ఎల్లపుడు అండగా నిలుస్తూ ధైర్యాన్ని ఇస్తాయన్నారు . అవగాహన కార్యక్రమాలు పెంచడం ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంత మహిళలు, విద్యార్థినులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ధైర్యంగా ముందుకు వస్తారని షీ-టీమ్ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు ప్రజల ఆదరణ పొందుతున్నాయి అన్నారు. తమకు వచ్చిన ఫిర్యాదులను స్వీకరిస్తూ ఆకతాయిల ఆగడాలను వీడియో రికార్డ్ చేయడంతో పాటు కొన్ని సందర్భాల్లో కేసులు సైతం నమోదు చేస్తున్నారన్నారు. ఆకతాయిలు వెంటపడి వేధించడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తిస్తే 100, 112,తో పాటు 7901142009, 8712656935 వాట్సాప్ నంబర్ లో సంప్రదించాలని , ఉన్నచోట నుండి ఫిర్యాదు చేయడానికి qr.tspolice.gov.in వెబ్సైట్లోకి లాగిన్ అవ్వడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చునితెలిపారు. బస్టాండ్, పాఠశాలలు. కళాశాలలు వద్ద మహిళ లను వేధించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా పరిధిలోని పోలీసు స్టేషన్ లలో మహిళల రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పాఠశాలలు, కళాశాలల వద్ద షీ-టీమ్ ఫోన్ నంబర్లు తెలిసేలా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఆకతాయిల వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు నిర్భయంగా ముందుకు రావాలిని. వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. 2023 జనవరి నుండివరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలో షి టీమ్స్ వారి వివరాలు. షి టీమ్స్ బృందం - 1, అవగాహన కార్యక్రమాలు - 120, షి టీమ్ సభ్యులు ఇప్పటి వరకు సందర్శించిన ప్రాంతాలు-580, రిజిస్టర్ చేయించిన కేసులు-56. రెడ్ హ్యాండెడ్ కేసులు-40, కౌన్సిలింగ్ చేసినవి-70. మహబూబాబాద్ జిల్లా లో జరిగిన కొన్ని సంఘటనలను చూసినట్లయితే జిల్లాలోని తొర్రూరు సబ్ డివిజన్లో ఒక గ్రామంలో ఒక స్కూల్ విద్యార్థి అయిన మైనర్ బాలికను తనకు పరిచయం ఉన్న ఒక వ్యక్తి వెంటపడి వేదించగా అమ్మాయ వ్యతిరేకించడంతో అబ్బాయి తన కుటుంబ సభ్యుల పై దాడి చేయగా అట్టి వ్యక్తిపై కేసు రిజిస్టర్ చేయించడం జరిగిందిని. తర్వాత ఆ గ్రామంలో మరల ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండటానికి అవగాహన కార్యక్రమం ను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో ఒక కాలేజీలో చదువుతున్న విద్యార్థిని తను రోజు కాలేజీకి వెళ్లి వచ్చే క్రమంలో పరిచయమైన ఆటో డ్రైవర్ తనను ట్రాప్ చేయగా అట్టి వ్యక్తిపై కేసు రిజిస్టర్ చేయించడం జరిగిందిని. జిల్లాలోని ఒక మండలంలో ఒక వివాహిత మహిళ యొక్క ఫోటోలను వారి బంధువు ఒకతను మార్ఫింగ్ చేసి తన కుటుంబ సభ్యులకు పంపి ఇబ్బంది పెట్టగా సదరు వ్యక్తిని గుర్తించి కేసు రిజిస్టర్ చేయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఒక కాలేజీ విద్యార్థి ని నీ తన దూరం బంధువు అయిన ఒక వ్యక్తి వెంటపడి కాలేజీకి వచ్చి ఇబ్బంది పెట్ట గా అట్టి వ్యక్తిపై కేసు రిజిస్టర్ చేయించడం జరిగిందన్నారు. బస్టాండ్ ఏరియాలలో విద్యార్థినులను ఈవిటీజింగ్ చేస్తుండగా వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కౌన్సిలింగ్ చేయడం, కొన్ని సందర్భాల్లో కేసులు చేయించడం కూడా జరిగిందన్నారు.

జిల్లా కేంద్రంలోని కొన్ని ఏరియాలలో, సినిమా థియేటర్ పరిసర ప్రాంతా లలో ఉండే యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి మత్తుకు బానిస అవుతున్నారని. చదువుకోవాల్సిన వయసులో మైనర్లు ఈ విధంగా దొంగతనాలకు పాల్పడడం, పదార్థాలకు బానిసవ్వడం, మహిళలపై వేధింపులకు పాల్పడటానికి వెనుకాడటం లేదని. ఇటువంటి వాటి గురించి కాలేజీలు, హాస్టల్ లు , గ్రామాలలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని. ఈ సందర్భంగా ఎస్పీ మహిళల రక్షణ కోసం, వారి హక్కులను కాపాడటం కోసం, మహిళల గౌరవ, ప్రతిష్టలకు పోలీస్ శాఖ అత్యధిక అత్యధిక ప్రాధాన్యతనిస్తుంది. పోలీసు ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, ప్రతి పోలీస్ స్టేషన్లో మహిళల సమస్యలు వినడానికి మహిళా కానిస్టేబుల్ నియామకం, పోలీస్ స్టేషన్లో మహిళలకు ప్రత్యేక మౌలిక సదుపాయాలు కల్పించడం, మహిళల రక్షణ కోసం మహిళా పోలీస్ స్టేషన్లు,ష్ టీమ్ లు, భరోసా సెంటర్ల ఏర్పాటు వంటి అనేక చర్యలను పోలీస్ శాఖ చేపడుతూ మహిళా దినోత్సవ స్ఫూర్తిని కొనసాగిస్తుందని తెలియజేసారు. బాధిత మహిళలకు అండగా ఉంటూ వారికి రక్షణ కల్పించడమే కాకుండా మహిళల సంరక్షణకు కూడా పోలీస్ శాఖ అన్ని రకాల చర్యలు చేపడుతుందని ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో తెలియజేసారు.

## ఏకశిల హై స్కూల్‌లో ఘనంగా

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



హనుమకొండ టౌన్, మర్చి 7, మేజర్ న్యూస్ : ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి 8 న జరుపుకుంటున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కె.యు.సి రోడ్, హన్మకొండ లోగల ఏకశిల హైస్కూల్ లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు మహిళల గొప్పతనం, మహిళా సాధికరత, సమాజం పట్ల మహిళలకు ఉన్న భాధ్యత గురించి వివరించారు. ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం, అన్నింటా సగం అంటూ మహిళా ఉపాధ్యాయనీలు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరీ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో మహిళల పట్ల ఉన్న వివక్షను తొలగించడమే మహిళా దినోత్సవం ప్రధాన లక్ష్యం అన్నారు. విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజి వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తున్నప్పటికీ ఇంకా అక్కడక్కడ మహిళపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని అలాంటి సంఘటనలను నియంత్రించేందుకు కఠిన చట్టాలను తీసుకువచ్చినా అవి నిర్వీరమైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలైన నేటి బాలికలు కూడా అన్ని అవకాశాలను వినియోగించుకోని అన్ని రంగాలలో రాణించేందుకు ఇప్పటి నుండే కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## తనిష్క్ బంగారు వజ్రాభరణాల స్టోర్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

హనుమకొండ టౌన్, మార్చి 7, మేజర్ న్యూస్: ప్రపంచంలోనే నాణ్యతకు మన్నికకు పేరుగాంచిన టాటా వారి ఉత్పత్తి తనిష్క్ బంగారు వజ్రాభరణాల స్టోర్ హనుమకొండలో తనిష్క్ సర్కిల్ నక్కలగుట్ట హనుమకొండ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు హాజరైన మహిళలు ఆనందోత్సాహాల నడుమ కార్యక్రమం ఎంత ఉల్లాసంగా ఆటల పాటలతో డ్యాన్స్ లతో కొనసాగించారు. తనిష్క్ యాజమాన్యం పోటీలను నిర్వహించగా పోటీలలో పాల్గొన్న మహిళలకు యాజమాన్యం బహుమతులు అందించారు. తనిష్క్ వరంగల్ ఫ్రాంచైజీ మేనేజింగ్ పార్ట్నర్ ప్రముఖ సమాజ సేవకులు, వ్యాపారవేత్త యశోద నారాయణరావు మాట్లాడుతూ సమాజంలో మహిళలు తమలో ఉన్న భయం అపోహాలు వీడి తిరుగులేని శక్తిగా అవతరించాలని ఆకాంక్షించారు. నమ్మకాన్ని స్వచ్ఛత కు తనిష్క్ పెట్టింది పేరు అన్నారు. మహిళలు సాధిస్తున్న విజయాలకు స్ఫూర్తి పొందుతూ అధైర్యం చెందకుండా ఘన విజయాలు సాధించాలని, దీనికి సంబంధించిన పరిజ్ఞానాన్ని యువతలో నింపుదామని పిలుపునిచ్చారు. మహిళల కోసం ప్రత్యేక సందర్భాల్లో వారికి నప్పే ప్రత్యేక కలెక్షన్లు తనిష్క్ నందు ఉన్నయన్నారు. మహిళలందరితో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా తనిష్క్ యాజమాన్యం వివిధ రంగాలలో రాణిస్తూన్న మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ దయామణి,మహిళా శిశు సంక్షేమ రిటైర్డ్ అధికారిణి కళాకుమారి, ఎల్ ఎన్ రేణుక, ఎల్ ఎన్ ఉష, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేదలకు వరం


### పెళ్లయిన వెంటనే లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం అందిస్తాం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




పరకాల, మార్చి 07, సూర్య న్యూస్: కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేదలకు వరమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి అన్నారు. గురువారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణం, పరకాల, దామెర, నడికూడా, ఆత్మకూరు మండలాల పరిధి లోని 69 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రేవూరి లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో పెళ్లయిన వెంటనే లక్ష 116 రూపాయల చెక్కుతో పాటు తులం బంగారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లబ్దిదారులకు అంద చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదల పక్షాన పని చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వంలో ఉన్న పథకాలను కూడా కొనసాగిస్తూ లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న సీఎం రేవంత్రెడ్డి గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ల బ్దిదారుల చెక్కులను ఇవ్వడం జరుగుతుందని వెంట వెంటనే ఆర్డీఓలు, తహశీల్దార్లు అందించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి

### స్వార్థ రాజకీయాల కోసం పార్టీ నుంచి వెళ్లినవారితో నష్టమేమీలేదు

### పార్టీ శ్రేణులు అధైర్యపడొద్దు

### ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకుని చూసుకుంటాం

### బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులను బెదిరింపులకు గురిచేస్తూ పార్టీ మారాలని బలవంతపు చర్యలు మానుకోవాలి

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, మార్చి 0 7, సూర్య న్యూస్: కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బి.ఆర్.ఎస్.పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండలోని వారి నివాసంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాలను ఎండగ ట్టాలని, స్వార్థరాజకీయాల కోసం పార్టీ



నుంచి వెళ్లిన వారితో నష్టమేమీ లేదన్నారు. పార్టీ నుంచి ఎందుకు వెళ్లామా అని.. వారు కూడా తమ తప్పును గుర్తిం చే రోజు దగ్గరలోనే ఉందన్నారు. పార్టీ శ్రే ణులు అధైర్యపడవద్దని, పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని అన్నారు. బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులను, కార్యకర్తలను బెదిరిం పులకు పాల్పడుతూ పార్టీ మారాలని చేస్తున్న బలవంతపు చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణకు సాధ్యంకాని హామీలు ఇచ్చి అబద్ధాల పునాదులపై అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లోక్సభ ఎన్నికల్లో బీఆర్ఎస్కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.



## కోట గుళ్ళ గణపేశ్వరుడికి రూ.30 వేలతో పట్టు వస్త్రాల బహూకరణ

గణపురం మార్చి 07 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వ రాలయం కోటగుళ్ళ గణపేశ్వర స్వామి వారికి గణపురం మండల కేంద్రానికి చెందిన పింగిలి సూర్యమ్మ రమేష్ చందర్ రెడ్డి దీప్తి సాధన్ రెడ్డి దంపతులు రూ.30 వేల తో స్వామివారికి పట్టు వస్త్రాలను బహూక రించారు. ప్రతి ఏడు స్వామివారికి సంవత్సరానికి సరిపడా వస్త్రాలను బహూకరించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా వారు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు ఆలయానికి పట్టు వస్త్రాలను బహూకరించిన పింగిలి కుటుంబ సభ్యులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



## దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో ర్యాలీ

పరకాల, మార్చి 07, సూర్య న్యూస్ : దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం పరకాలలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డికి వి నతి పత్రం అందచేశారు. దళిత బంధు సాధన సమితి కన్వీనర్ ఏకు కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోకిల మహేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో దామెర జడ్పిటిసి కృష్ణమూర్తి, శంకరన్న, చక్రపాణి, కొడ పాక భాస్కర్, రఘుపతి, సుమన్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

